జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :135 పేజీలు 8 వెల : 5 బుధవారం 25 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం
ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం
కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
2లో





2లో


## కస్తూర్బా పాఠశాలల సమస్యలపై తక్షణ స్పందన
మంత్రి లోకేశ్‌ను అభినందించిన హైకోర్టు


2లో

## కల్తీ నెయ్యిపై తలోమాట
హెరిటేజ్ వ్యవహారంపై ఎందుకీ దాపరికం
లోకేశ్ తీరుపై మండిపడ్డ బొత్స

# మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గుదల
**20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయి**
**ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు**
**మండలిలో చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడి**

అమరావతి: కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు. గతంలో కేసులు నమోదు కాలేదని, కానీ తాము ప్రతి కేసును నమోదు చేయడంతో నేరాల సంఖ్య తెలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ఎ÷-లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ÷ల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.



## రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు
# నిర్ధారణ

**కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు.**

**2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ఎలాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు.**

- వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ
- 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం
- ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా
- అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు
- కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు
- మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

అమరావతి:వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు.



# పులివెందులకు చేరుకున్న జగన్

**పులివెందుల:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం, జగన్ పులివెందులకు బయల్దేరి వెళ్లారు. ఆయన ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలు తెలుసుకో నున్నారు. పులివెందులలోని భాకరావిపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు పులివెందుల నివాసం నుంచి బయలుదేరి వేంపల్లి మండలం నందిపల్లి చేరుకుంటారు. అక్కడ వెలసిన నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. మధ్యావిహ్నం పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

## సాగునీరు అందించిన
# పాపాన పోలేదు



పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు.
2లో

- రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకరా పారలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు


2లో

కల్తీ నెయ్యి వ్యవహారంలో
## దోషులకు శిక్షపడాల్సిందే
- ఆనాటి బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు
- రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని రుజువయ్యింది
- అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్: ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.



**5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం**

హైదరాబాద్: రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239

మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జగ్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# సాగునీరు అందించిన పాపాన పోలేదు



వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ

ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# కస్తూర్బా పాఠశాలల సమస్యలపై తక్షణ స్పందన

అమరావతి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

హైదరాబాద్::జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను

ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ం

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

హైదరాబాద్: తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరొంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్



కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా

పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు

తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ

స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే



అమరావతి: కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే కదా?‘ అని పవన్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్ధాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు



భోపాల్: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని

మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# మీ అరచాకాలను ఇక సహించేది లేదు

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది.

# గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్లు

అమరావతి:గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని నీటిపారుదల శ్యాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానిమస్తూ.. ఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.

# కొండప్రాంతాల్లో రహదారుకలు అడవితల్లి బాట

అమరావతి: గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల కోసం 'అడవితల్లి బాట' కార్యక్రమం చేపట్టినట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలవుతోందని.. దీని ద్వారా సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని మంత్రి వివరించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు తొమ్మిదో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ 'అడవితల్లి బాట' కార్యక్రమంపై ప్రశ్న లేవనెత్తారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభలో లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. మన్యం ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారని మంత్రి అన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం కోసం డోలీల ద్వారా రోగులను తరలించాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని చేపట్టారని నాదెండ్ల మనోహర్ వివరించారు. అలాగే ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల సమస్యను కొణతాల రామకృష్ణ సభలో ప్రస్తావించారు. ఈ గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల్లో ఓటుహక్కును కలిగి ఉన్నారన్నారు. అయితే.. ఏపీ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఒడిశా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కోటమ్మ అవ్వ దేవరలో సేవా స్ఫూర్తి చాటిన బుట్టా కుటుంబం... భక్తులకు నిరంతర మంచినీటి సదుపాయం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కోటమ్మ అవ్వ దేవర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎండ తీవ్రత మధ్య తాగునీటి కొరత తలెత్తకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల అధ్యక్షులు జె. శివారెడ్డి గౌడ్, మండల ఉపాధ్యక్షులు మాచాపురం కోటేశ్వరరావు గార్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త బుట్టా రేణుక గారిని సంప్రదించి భక్తుల కోసం తక్షణమే మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.శివారెడ్డి గౌడ్ మరియు కోటేశ్వరరావు గార్ల అభ్యర్థనకు శ్రీమతి బుట్టా రేణుక గారు వెంటనే స్పందిస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే తన భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారికి సమాచారం అందించారు. స్పందనలో వేగం, సేవలో నిబద్ధత చూపిన ఆయన ఆధ్వర్యంలో బుట్టా ఫౌండేషన్ ద్వారా తక్షణమే మంచినీటి ట్యాంకర్లు మాచాపురం గ్రామానికి తరలించి ఏర్పాటు చేశారు.దేవరకు విచ్చేసిన భక్తులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగించడంతో గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సేవా దృక్పథంతో ముందుకొచ్చిన బుట్టా కుటుంబాన్ని స్థానికులు అభినందించారు. సామాజిక బాధ్యతతో, ప్రజల అవసరాలకు స్పందించే నాయకత్వం ఇదేనని పలువురు కొనియాడుతున్నారు.

# ఇంటర్,10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి: సీఎస్ కె.రామ కృష్ణ రావు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి.పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్..
ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు




మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.
ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

# 100 శాతం అంగవైకల్యం గల వికలాంగురాలు భూపతి లావణ్య కు రూ.15 వేల పింఛన్ మంజూరు చేయాలి:-

**ఆత్మకూరు ఉదయం న్యూస్**





వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి - బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ పాములపాడు (ఫిబ్రవరి-23):- పాములపాడు గ్రామానికి చెందిన పూర్తి అంగవైకల్యం గల వికలాంగురాలు భూపతి లావణ్య కు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ రూ.6 వేల నుంచి రూ. 15 వేల వరకు పెంచాలని ప్రభుత్వానికి బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ కోరుతూ సోమవారం బిజెపి"జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ఎస్ లో ప్రజా సమస్యలను తహసిల్దార్, ఎంపీడీవో లకు తెలియజేస్తూ వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సూచనలతో సోమవారం "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా వికలాంగుల సమస్యలపై తహసిల్దార్-జి.సుభద్రమ్మ, ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ లకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. పాములపాడు గ్రామానికి చెందిన వికలాంగురాలు భూపతి లావణ్య కు 100 శాతం పూర్తి అంగవైకల్యం ఉందని రూ. 6వేలు నుంచి రూ 15 వేలు వరకు పెంచాలని, వికలాంగురాలు తల్లి అధికారులను కోరడం జరిగింది. నూతన ట్రైసైకిల్తో పాటు గృహం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా హక్కును రక్షిదాం

**హొళగుంద ఉదయం న్యూస్**




మండల పరిధిలో హెబట్టం గ్రామంలో మంగళవారం పిల్లలను అన్ని పనుల నుండి విముక్తి చేద్దాం విద్యా హక్కును రక్షిదాం....!!బాల్యం లో పెళ్లి వద్దు!!!
బాల్యం పిల్లలహక్కు!!!
!!హింస రహిత బాల్యం పిల్లలహక్కు -పిల్లలపై జరిగే ఎటువంటి హింసనైనా ఖండిద్దాం అన్ని రకాల హింస నుండి పిల్లలను రక్షిదాం..!!అనే నినాదంతో ఎం వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటికి ఇంటికి వెళ్ళి పిల్లల తల్లీ తండ్రులుకు అవగాహన కల్పించడం మైనది.. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలి.పిల్లల చేత ఏ విధమైన పనులు చెయిశీచిన చట్టరీత్యా నేరమాని గ్రామస్తులుకు చెప్పడం మైనది.మరియు బడి బయట ప్రతి పిల్లలు బడిలోనే ఉండాలి విద్యా హక్కు చట్టం ప్రకారం. ఎం వి. ఫౌండేషన్ ద్వారా బడి బయట పిల్లలును అడ్మిషన్ చేయించడం మైనది.పిల్లల .రాఘవేంద్ర.నరసింహ .కార్తీక్.
ఈ కార్యక్రమం ప్రభుత్వం ఉపాధ్యాయులు హెడ్ మాస్టర్ భీమా రెడ్డి. సి ఆర్ పి లక్ష్మప్ప ఎంవి. ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ సేవా నాయక్. యువకులు అలాగే ఎంవి. ఫౌండేషన్ క్లస్టర్ ఆర్గనైజేషన్ శేఖన్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు....

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

వాషింగ్టన్: నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.



# నాన్న "ఎప్పుడూ ఒంటరివాడే?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ సెక్రటరీ వడ్డేపల్లి ప్రదీప్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

వడ్డేపల్లి ప్రదీప్ మాట్లాడుతూ అమ్మా,పిల్లలూ ఒక్కటౌతుంటారు ఈ సృష్టిలోనాన్న ఎప్పుడూ ఒంటరి వాడేఅమ్మ మాత్రమే తరుచూ మంచిది అవుతూ ఉంటుంది, పిల్లల దృష్టిలోకని,పెంచటం అమ్మే అన్నట్లు కనిపిస్తుంది.నాన్న బాధ్యత ఏమీ లేనట్టు అనిపిస్తుంది..కనటం అమ్మేఅయినా కలలుకనటం నాన్న పనేనని.
ఎంతమంది పిల్లలకు అర్థమౌతుంది?పెంచటం అమ్మే అయినాబాధ్యతో పెరగటం నాన్నవల్లేనని,కొంతమంది పిల్లలకే అర్థమవుతుంది. సేవచేయటం అమ్మవంతు,సరిచేయటం నాన్నతంతు.అమ్మకు ఎప్పుడూ పిల్లలలోని గుణాలే కనబడుతాయి.నాన్నకు మాత్రం పిల్లలలోని గుణాలతోపాటు దోషాలుకూడా కనబడుతాయి..వడ్డేపల్లి ప్రదీప్ అన్నారు.
ప్రేమించటం అమ్మవంతు అయితే,
దీవించటం నాన్నవంతు.ఆకలితీర్చటం అమ్మవంతు అయితే,ఆశలుతీర్చటం నాన్నవంతు.
అమ్మప్రేమ అనుక్షణం బహిర్గతమౌతుంటుంది,
నాన్నదీవెన ప్రతిక్షణం అంతర్గతంగానే ఉంటుంది.
అమ్మగుండెలో పిల్లల సుఖానికి
సంబంధించిన ఆలోచనే ఉంటుంది.
నాన్నగుండెలో పిల్లల క్షేమానికి
అనుబంధించిన ఆవేదనే ఉంటుంది..
అమ్మఆరాటాన్ని కన్నీళ్లు చెపుతాయి,
నాన్న ఆత్రుతని కళ్ళు మాత్రమె చెపుతాయి.
కనిపించే ఆరాటం అమ్మది,
కనిపించని పోరాటం నాన్నది.
అమ్మకి లైకులెక్కువ,
నాన్నకి షాకులెక్కువ.
అమ్మ ఏడవటం కనిపిస్తుంది,
నాన్న ఎద చెరువవటం కనిపించదు.
గుర్తింపు తెచ్చుకున్న దేవత అమ్మ,
గుర్తింపు పొందలేని దేవుడు నాన్న..
పిల్లల జీవితానికి అమ్మ ఒకకళ అయితే, నాన్న తళతళ.
వినిపించే దేవత అమ్మ అయితే,
కనపడని దేవుడు నాన్న.
పిల్లల ఓట్లే అమ్మకు ఆస్తి,
నాన్నకు మాత్రం అన్నీ నాస్తి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ సెక్రటరీ వడ్డేపల్లి ప్రదీప్ అన్నారు.

# ఇంటి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి.




హోళగుంద,ఉదయం న్యూస్:మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో చేపట్టిన ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మంగళవారం హౌసింగ్ పిడి చిరంజీవి లబ్ధిదారులకు సూచించారు.ముందుగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పిడి చిరంజీవి మాట్లాడుతూ థర్డ్ పార్టీ వారికి రూ.30000/- అందిస్తే సగానికి నిలబడిన ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి అందిస్తారని తెలియజేశారు.ముఖ్యంగా మార్చి 25 తేదీ లోపు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ విజయకుమార్,ఎంపీడీఓ విజయ లలిత,హౌసింగ్ ఏఈ గోపీనాథ్ వర్మ,ఇంజనీరింగ్ అసెంట్లు చాణక్య,సునీత,గిరి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ):కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే.
2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది.

# నృరసింహ మాలాధారులు అహోబిలంకి పయనం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివేళ్ళ:; సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి గురు స్వామి లక్ష్మీ నరసింహుడు ఆధ్వర్యంలో మాలదారులు సుమారు 30 మంది భక్తులు స్వామి మాల ధరించిన స్వాములు 41 రోజులు పాటు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో కఠోర దీక్ష, చేసి, ప్రత్యేక పూజలు, దీక్ష విరమణ చేసి అహోబిలానికి మంగళవారం బయలుదేరారు. 11 మంది స్వాములు కాలినడకన అహోబిలానికి బయలుదేరారు.స్థానిక రామాలయం లో గురుస్వాములతో ఇరుముడి కట్టించుకుని మేళతాళాలతోబయలుదేరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి పట్టాభి రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు...

**కొలిమిగుండ్ల ఫిబ్రవరి 24 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయస్వామి క్షేత్రం వద్ద నూతనంగా నిర్మించిన పట్టాభి రామాలయంలో ఈనెల 27 నుండి 3 రోజులపాటు సీతారాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సీనియర్ పురోహితుడు జానకిరామయ్య శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, ఇంకా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 1వ తేదీ వేదమంత్రోచారణ మధ్య సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహోత్సవాల సందర్భంగా చెక్కభజన, కోలాటం తోపాటు భజన పోటీలు ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. అనంతరం పేరు సోమల విష్ణు కంటి క్షేత్ర పీఠాధిపతి రామ్మోహన్ స్వామి, శ్రీనివాస్ ఆచారి, విష్ణు స్వామీలు ఆధ్యాత్మిక తమ ప్రసంగాలను వినిపిస్తారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 నిర్వహణ గురించి చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు 82 సెంటర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహిస్తున్నట్లు జిల్లాలో మొత్తం 15358 విద్యార్థులు అందులో బాలురు 7700, బాలికలు 7637, తో పాటు ప్రవేట్ విద్యార్థులు 21 పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరిడెంట్ 82, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు 82, కస్టోడియన్స్ ఆఫీసర్ లు 9 నియమించినట్లు తెలిపారు. 82 కేంద్రాల్లో వాష్ రూమ్స్ క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, సెంటర్ లో ఏఎన్ఎం మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరిడెంట్లు మీరు విధులు నిర్వహించే సెంటర్ లో అన్ని వసతులు ఉన్నాయని చెక్ చేసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరి, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్ లైట్లు అమర్చుకోవాలని, పర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నుండి సెంటర్ వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్ కి చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ఏ సెంటర్ లో సైతం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పగడ్బందిగా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. సెంటర్ పరీక్ష నిర్వహించే పూర్తి బాధ్యత చీఫ్ సూపరిడెంట్ మాత్రమే అని పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్ కు శిక్షణ అందించాలని తెలిపారు.జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి సెంటర్ లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్ లను పోలీస్ అధికారుల సమక్షం లో ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 బోర్డ్ ప్రతి రూమ్ లో పరీక్ష రాసే విద్యార్థులు కు సమయం తెలపాలని సెంటర్ కి పరీక్ష సమయానికి కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు.అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి విధులు ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో విజయ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి పరీక్ష కి నిర్వహణ 3, 4 రోజుల గ్యాబ్ ఉన్నందున చదువుకోడానికి స్కూల్ కి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. పిఎం- శ్రీ లో ఎంపిక చేసిన పాఠశాలలో మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,
సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు ఉన్నారు.

## అధికారులు నిర్లక్ష్య వైఖరిని మార్చుకోవాలి...

## వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అధికారులందరూ నిర్లక్ష్య వైఖరిని మార్చుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప తెలియజేశారు.మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు నీటిని అందించాలని ఆయన అధికారులకు తెలియజేశారు. అధికారులందరూ గ్రామ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అభివృద్ధి పనులలో భాగంగా వచ్చిన నిధులను కూడా అధికారులు నిలబెడుతున్నారని ఆయన సభాముఖంగా తెలియజేశారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి మారాలని ఆయన తెలియజేశారు.దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ వైస్ ఎంపీపీ తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామాంజినమ్మ,జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,తహసిల్దార్ రవి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి



**కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియా సమావేశం**


**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని కుట్రలు చేసినా కరీంనగర్ మహాశక్తి అమ్మవారి, భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే తట్టుకుని కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాం.మొక్కులు తీర్చుకునేందుకే భాగ్యలక్ష్మీ ఆలయానికి వచ్చాంబాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం చాలా పవర్ ఫుల్..బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంజాబ్ స్వర్ణ దేవాలయం తరహాలో భాగ్యలక్ష్మీ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తాం
పాతబస్తీ హిందువులకు రక్ష భాగ్యలక్ష్మీ అమ్మవారు.
గతంలో ఎంతో మంది హిందువులు పాతబస్తీ నుండి వెళ్లారుఅమ్మవారి శక్తి తెలుసుకుని మళ్లీ పాతబస్తీకి విచ్చేశారు
భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించిన.
కేసీఆర్ సర్కార్ దాడులను తట్టుకుని ప్రజా సంగ్రామ యాత్రను దిగ్విజయం చేశాం
ప్రజాసంగ్రామ యాత్ర ద్వారా 1640 కి.మీలు నడిచిన. పాదయాత్ర ప్రారంభించి 1640 రోజులు పూర్తయ్యింది. మజ్లిస్ కంచుకోటను బద్దలు కొట్టి ఇదే చోట ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించిన
హైదరాబాద్ లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకోవడానికి మేం సిద్ధం.
కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా మా బూట్లు నాకాల్సిందేనని మజ్లిస్ నేతలు చెబుతున్నారంటే సిగ్గుండాలి
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలరా మీది ఓ బతుకేనా? మీరు నిజంగా హిందువులైతే మీలో రక్తం ఉంటే ఆ పార్టీలను వదిలి కాషాయ జెండా పట్టండి.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 27 నెలలైంది నాటి నుండి నేటి వరకు దేవాలయాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి.సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి మొదలు సంతోష్ నగర్ భూలక్ష్మీ, బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయి.
ఇంత పెద్ద ఎత్తున ఆలయాలపై దాడులు జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదు?గోహత్యలు, లవ్ జిహాదీల పేరుతో హిందూ అమ్మాయిలపై డ్రగ్స్ ఇస్తూ అత్యాచారాలు చేస్తున్నా స్పందించరా?
హిందూ ధర్మాన్ని కాపాడాలనే సంకల్పంతో కసితో మేం పనిచేస్తున్నాంహిందూ సమాజం జాగ్రుతం కాకపోతే అందరవి బిచ్చపు బతుకులే అవుతాయి.
హనుమాన్, అయప్ప, భవానీ మాల వేసుకుంటే సెలవు ఇవ్వరుమాల వేసుకున్న పిల్లలను కూడా స్కూలుకు రానీయ్యడం లేదు.అయినా భరిస్తూ ఉందామా,
కరీంనగర్ లో ముస్లిం మహిళలంతా ఒక్కటై బీజేపీకి ఓటేశారుబాన్సువాడలో ఎంఐఎం పార్టీ నేతలు హిందువులపై రాళ్ల దాడి చేసినా పట్టించుకోరా?
ఆ రాళ్లదాడి దృశ్యాలను డీజీపికి, మీడియాకు పంపినా పట్టించుకోలే,దాడి బాధ్యులను కాకుండా బాధితులను, అమాయక హిందువులను అదుపులోకి తీసుకోవడం సిగ్గు చేటుపోలీసులారా
మీరు వెంటనే అక్రమ
అరెస్టలు ఆపండి..దాడులు చేసిన ఎంఐఎం గూండాలను వెంటనే అరెస్ట్ చేస్తారా? లేదా?లేనిపక్షంలో నేనే స్వయంగా బాన్సువాడకు వెళతా హిందువులకు రక్షణ కవచంగా నిలుస్తా.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని

**జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



నేటి నుండి ఏప్రిల్ 18వ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి ఆవంచనీయ సంఘటన జరగకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామని తెలియజేశారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ. నేటి నుంచి వచ్చే నెల మార్చి 18వ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు.
అలాగే విద్యార్డులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.
అలాగే పరీక్షల సమయంలో విద్యార్డులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్డులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 9949330191 కి ఫోన్ చేయవచ్చున్నారు.
ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు అధికారంలో ఉన్న పాలకులకు పట్టవా.?:- సిపిఎం పార్టీ నాయకులు

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




పాములపాడు( అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్సీపీ లకు ప్రజాస్వామ్యానికి దేవాలయం అయినా శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించకుండా లేచిన దగ్గర నుండి ప్రతిరోజు తిరుపతి లడ్డుపై వివాదం చేయడం తగదని సిపిఎం మండల కార్యదర్శి డి. స్వామన్న అన్నారు. స్థానిక సిపిఎం ఆఫీసులో విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ తిరుపతి లడ్డు వ్యవహారం పరస్పరం విమర్శలతో కాలం గడుపుతున్నారని పాలకులకు ప్రజా సమస్యలు వారి సంక్షేమం పట్టడం లేదని ప్రతిపక్ష నేతలు సైతం ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. సున్నిత అంశమైన దానిని రాజకీయం చేయడం తగదన్నారు రాష్ట్రంలో పలు సమస్యలు రాజ్యమేలుతున్నాయని వాటిని పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగంగా వాగ్దానాలైన ఆడబిడ్డ నిధి నిరుద్యోగ భృతి అన్నదాత సుఖీభవ ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ వంటి పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కౌలు రైతులు నిరుద్యోగులు మహిళలు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాసనసభలో చర్చించక పోవడం దురదృష్టకరమన్నారు. రైతుల ఆత్మహత్యలు మహిళల చిన్నారులపై లైంగిక దాడులు కొనసాగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా అన్నదాత సుఖీభవ కింద 20000 ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు గ్రామలలో పనులు లేక వ్యవసాయ కూలీలు వలసలు పోతుంటే ఎందుకు ఉపాధి కల్పించలేక పోతున్నారన్నారు ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్చారు తప్ప ఉపాధిని ఎందుకు కల్పించలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడంతో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ కాసాయి దళం విద్యార్థులపై దాడులకు తెగబడుతుంటే ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఉపాధి హామీ చట్టం పేరును అలాగే కొనసాగించి సమర్థవంతంగా అమలు చేయాలని అనగారిన వర్గాల మీద జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమ
లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. రానున్న వేసవికాలం దృష్ట్యా బోర్లకు మరమ్మతులు చేయించి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రానున్న రోజుల్లో ప్రజా సమస్యలను అధికారులు, పాలకులు, ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మేకల.రాజు, రంగస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో

## ప్రభుత్వం-ఏపీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ ఉద్యోగులపై దయ చూపండి.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్.టీ.సి. సంస్థ యాజమాన్యం 12 డిపోలలో ఎలక్ట్రిక్ బస్సులు పినాకిల్ సంస్థ ద్వారా నిర్వహించాలని, అందులో నాలుగు డిపోల షెడ్యూల్ మరియు సిబ్బందిని ట్రాన్స్ఫర్ చేసి ఆడిపోలను పూర్తిస్థాయిలో ఎత్తివేసి ప్రైవేటు వారికి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ సెంట్రల్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం మేరకు తేదీ:24.02.2026 మంగళవారం నాడు ఎమ్మిగనూరు డిపో నందు ఉదయం 5 గంటల మొదటి డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జీ లను ధరించి డ్యూటీ లకు హాజరవడం జరిగినది. ఉదయం 11 గంటలకు డిపో ఎదురుగా గేట్ మీటింగ్ లో పాల్గొన్న చీవీఖూా ఎమ్మిగనూరు డిపో సభ్యులు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ 12 డిపోలలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి పినాకిల్ సంస్థకు అప్పజెప్పి ప్రైవేటు సంస్థ ద్వారా ఏపీఎస్ఆర్టీసీలో నడపాలని ఆలోచనను మానుకోవాలని, ఉన్న డిపోలను ప్రైవేటు వారికి దారా దత్తం చేయు విధానం ఆపాలని ఇప్పటికే మన సంస్థలో ఆన్ కాల్ డ్రైవర్ల వ్యవస్థను నడుపుతున్న విషయంపై నేషనల్ మజ్ద్ యూనిటీ అసోసియేషన్ ఆన్ కాల్ డ్రైవర్లను రెగ్యులర్ చేస్తూ ఎలక్ట్రికల్ బస్సులను గవర్నమెంట్ ద్వారా కొ నీ ఏపీఎస్ఆర్టీసీ ద్వారా నడపాలని కోరారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని ఉన్న ఉద్యోగులకు మనుగడ ఉండదని ఉద్యోగ భద్రత ఉండదని గేట్ మీటింగ్లో ముస్తాక్ అహ్మద్ ప్రస్తావించారు.
ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ ఎన్ పి ఎం సాహెబ్ , రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ సురేష్ బాబు, డి. ఎం. బాషా ఏ.మంజుల , వై . నీలకంఠ, ఎన్డీగిరి, ఎంఎల్ రెడ్డి, బజారప్ప, తిమ్మప్ప ,బాలరాజు, మునిస్వామి, ప్రసాద్, ఓంకార్, శ్రీనివాసులు, కే ఏ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి?



తెలుగుదేశం పార్టీ ఐవిఆర్ సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి భారీ మెజార్టీ

మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే సూర్యనారాయణ రెడ్డి

సూర్యనారాయణ రెడ్డి బలమైన నేత

ఆయన స్వగ్రామం బద్వేలు నియోజకవర్గం వేములూరు

అంతా మన మంచికే తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నాయకులు

రెండు రోజులుగా ఇదే చర్చ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు తెలుగుదేశం పార్టీ పగ్గాలు డిసిసిబి చైర్మన్మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది బద్వేల్ నియోజకవర్గం వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే జరిగింది దాదాపు 35 సంవత్సరాలుగా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన మొదటినుంచి క్రియశిల పాత్ర పోషిస్తున్నారు ఇది ఎవరు కాదని సత్యం ఇటువంటి వ్యక్తికి బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం యోచిస్తుంది తెలుగుదేశం పార్టీలోనూ ఇదే చర్చ కొన్ని రోజులుగా జరుగుతుంది గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి జీవించి ఉన్నంతకాలం బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు ఆయన చనిపోయిన తర్వాత ఆయన ఏకైక కూతురు విజయమ్మ ఉప ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు అదే తెలుగుదేశం పార్టీకి బద్వేల్ అసెంబ్లీలో చివరి విజయం ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇది కూడా పార్టీ అధిష్టానం గుర్తించింది బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఉన్నారు విజయమ్మ రితెష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లో పార్టీని నడిపిస్తూ ఉంటారు బద్వేల్ అసెంబ్లీ అంటేనే వీరారెడ్డి గుర్తుకొస్తారు 2001 ఎన్నికల ముందు వరకు బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది ఇప్పుడు నియోజవర్గం వైసీపీకి వన్ సైడ్ అయింది కేవలం తెలుగుదేశం పార్టీ తప్పిదాలు ముఖ్య నేతల కుల పిచ్చి అహంకారం కారణంగానే తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ఓట్లను పోగొట్టుకుంది అంతేగాక బద్వేలు తెలుగుదేశం పార్టీలో భజన బృందాల బెడద ఎక్కువగా ఉంది కనీసం 10 ఓట్లు కూడా పార్టీకి సంపాదించే లేని మినీ నాయకులు కొందరు ముఖ్య నాయకులను అంటిపెట్టుకొని తమ పనులు చూసుకుంటారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం ఇప్పుడు పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం ఇందులో భాగంగానే రితీష్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్లు ఐ వి ఆర్ సర్వే ద్వారా చేస్తున్నట్లు సమాచారం ఇందులో ఎక్కువ శాతం సూర్యనారాయణ రెడ్డి వైపుమొగ్గు చూపినట్లు తెలిసింది జిల్లా పార్టీ వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి ఇంచార్జ్ మార్చకపోతే తెలుగుదేశం పార్టీ బద్వేలు అసెంబ్లీలో మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని సూచనలతో కూడిన హెచ్చరికలు చేస్తున్నాయి

# ఏసీబీ వలలో పులివెందుల సిఐ సింహాద్రిపురం ఎస్ఐ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కడప.అనంతపురం ఏసీబీ అధికారులు ఒక పథకం ప్రకారం అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం సంచలనంగా మారింది... వారు కూడా పోలీస్ శాఖ వారికి చెందిన వాడుకోవడంతో ఏ స్థాయిలో అవినీతి జరిగినా అరెస్టు చేస్తామని ఏసీబీ అధికారులు అవినీతి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారుకడప ఏసీబీ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు... పులివెందుల సిఐ ఎన్.వి.రమణ, సింహాద్రిపురం ఎస్సై అనిల్ కుమార్ లను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్టు చేశారు... వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లాకు చెందిన ఒక ఫైనాన్స్ సమస్థ... ద్విచక్ర వాహనాన్ని సరిగా కంతులు చెల్లించకపోవడంతో స్వాధీనం చేసుకుంది... దానిని కడప జిల్లా పులివెందులకు చెందిన ఒక వ్యక్తి ... వాహనాల బ్రోకర్ ద్వారా కొనుగోలు చేశారు... కంపెనీ నియమ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వ్యక్తి ఎన్వోసీ తీసుకున్నారు ...అయితే అతని పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు... అసలు చిక్కు అక్కడే వచ్చింది..ఆ ద్విచక్ర వాహనాన్ని ఒక దొంగ చోరీ చేశాడు... ఆ వాహనంపై వెళ్తూ మహిళ మెడలోని బంగారు హారాన్ని బలవంతంగా దొంగలించాడు రంగంలోకి దిగిన పోలీసులు వాహనం ఎవరి పేరు మీద ఉంది... ఎవరికి విక్రయించారు... కొనుగోలు చేసిన వ్యక్తికి బంగారు చోరి నిందితుడికి గల సంబంధం ఏమిటి ఇలాంటి వివరాలుతో రంగంలోకి దిగారు పోలీసులు... సీఐ ఎన్వి రమణ, సింహాద్రిపురం ఎస్సై అనిల్ కుమార్ ఏకంగా వారి వద్ద నుండి 20 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు... చివరకు 3 లక్షలకు డీల్ కుదిరింది... మొదటి విడతగా 1.50 లక్షల రూపాయలు పోలీసు అధికారులకు వారు ముట్ట చెప్పారు... మిగిలిన మొత్తం ఇచ్చే క్రమంలో ఏసీబీ అధికారులను ఆశ్రయించగా... వారు వలపన్ని పులివెందుల సిఐ ఎన్.వి రమణ... ఎస్సై అనిల్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేశారు...

# ఉద్యోగులు పెన్షనర్లకు శుభవార్త చెప్పిన రేవంత్ రెడ్డి సర్కారు



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కొత్త ఆరోగ్య, ప్రమాద బీమా పథకాలకు కేబినెట్ ఆమోదం60 ఏళ్లలోపు ఉద్యోగి సహజ మరణానికి రూ.10 లక్షల అదనపు సాయం.క్యాష్‌లెస్ వైద్యం కోసం డిజిటల్ హెల్త్ కార్డుల జారీ

జీతంలో 1.5 శాతం కంట్రిబ్యూషన్‌తో కొత్త హెల్త్ స్కీమ్ అమలు. తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి కోసం రెండు కీలకమైన సంక్షేమ పథకాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం, ఈ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వెల్లడించారు.

కొత్తగా ప్రవేశపెట్టనున్న పథకం ప్రకారం, 60 ఏళ్లలోపు సర్వీసులో ఉన్న ఉద్యోగి సహజంగా మరణిస్తే, వారికి అందే రెగ్యులర్ ప్రయోజనాలతో పాటు అదనంగా రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అందించనున్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయలకు పైగా పరిహారం ఇచ్చేలా మరో పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ బీమా పథకాలకు ఉద్యోగుల నుంచి ఎలాంటి ప్రీమియం వసూలు చేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

దీంతో పాటు, ఉద్యోగుల చిరకాల డిమాండ్ అయిన క్యాష్‌లెస్ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్‌కు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. దీని కింద ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరనుంది. ఈ పథకం కోసం ఉద్యోగులు తమ మూల వేతనం నుంచి 1.5 శాతం చెల్లించనుండగా, అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుంది. ఈ నిధులతో ఏర్పాటు చేసే ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని 652 ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందిస్తారు. లబ్ధిదారులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయాలతో సుమారు 7.56 లక్షల మంది ఉద్యోగులు పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలి... ఎంపీపీ రామాంజినమ్మ

## సర్పంచ్ బాలమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన అధికారులు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ రామాంజినమ్మ,జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్పలు తెలియజేశారు. మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించారు.సర్వసభ్య సమావేశంలో ముందుగా మీటే తాండ గ్రామ సర్పంచ్ రమావత్ బాలమ్మ మృతి పట్ల అధికారులు,ప్రజాప్రతినిధులు కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.అనంతరం వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి అధికారులకు వినిపించారు.అనంతరం ఆరోగ్యశాఖ తరపున ఏఎన్ఎం సరస్వతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సర్వేల ద్వారా ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏఎన్ఎం విధులను నిర్వహించలేకపోతున్నామని ఆమె సభాముఖంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేశారు.ఈ సర్వేల ద్వారా సమయం వృధా అయ్యి ప్రజలకు అందించిన సేవలను అందించలేకపోతున్నామని ఆమె అధికారులకు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ వ్యాక్సినేషన్ రోజు మాత్రమే ఆరోగ్య శాఖ వారికి సర్వే మినహాయింపు ఉంటుందని,మిగతా రోజులు సర్వేలు అన్ని శాఖల అధికారులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం త్వరలో ముగుస్తుండడంతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి,డిప్యూటీ ఎంపీడీవో మారుతి ప్రసాద్,పగిడిరాయి మెడికల్ ఆఫీసర్ అనిల్,వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ, ఏపీఎం రాధాకృష్ణ,ఏపీవో రామకృష్ణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్,ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ మధుసూదన్,ఏఈఓ లక్ష్మీనారాయణ, సిఆర్పి నగేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబిక,ఎంపీపీ గౌరవ సలహాదారులు హనుమంతు,కో ఆప్షన్ మెంబర్ చాంద్బాషా,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం

**కరీంనగర్ పోలీస్ కమిషనర్**
**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీ గౌష్ ఆలం తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. దృష్టి లోపం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడానికి మరియు డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ ఉచిత పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారంనాడు సీపీ, పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఇతర పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

??కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఈ సందర్భంగా మాట్లాడుతూ. డ్రైవర్ల భద్రతకు తమ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. “అరైవ్ అలైవ్” చొరవతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

?సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన కంటి చూపు చాలా ముఖ్యం. ప్రైవేట్ వాహనాలు, టిజిఆర్టిసి ఆటోలు మరియు భారీ వాహనాల డ్రైవర్లందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు.కార్యక్రమ వివరాలు:కార్యక్రమం: డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరంఫిబ్రవరి 27, 2026వేదిక: అస్త్ర కన్వెన్షన్ హాల్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్. నిర్వాహకులు: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాల్లోని డ్రైవర్లందరూ ఫిబ్రవరి 27న అస్త్ర కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీలు వెంకటస్వామి , విజయకుమార్, శ్రీనివాస్, శ్రీనివాస జి, రమేష్, సతీష్ ,

రమేష్,ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాట్సాప్ సేవలపై ప్రజలలో అవగాహన పెంచాలి.

**రాయచోటి, ఫిబ్రవరి 24:(ఉదయం ప్రతినిధి)**



వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజలను అవగాహన పెంచాలని, ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.మంగళ వారం సాయంత్రం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రజల నుండి వివిధ రకాల సేవలపై తీసుకున్న అభిప్రాయాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన అర్జీలు, వాట్సాప్ ద్వారా సేవలు, సమగ్ర కుటుంబ సర్వే, పీఎం కుసుం, పీఎం సూర్య ఘర్, స్వామిత్వ, వికసిత్ భారత్ జి రామ్ జి పనులు, హౌసింగ్, రీ సర్వే స్వర్ణాంధ్ర కేపిఐలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో అమలు చేస్తున్న ఎం ఎస్ ఎం ఈ పార్కులు, పర్యాటక సంబంధిత ప్రధాన ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు చేపట్టి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ ఎన్టీఆర్ హౌసింగ్- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో మంచి పురోగతి సాధించాలని జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రజల నుంచి వివిధ అంశాలపై తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ మరియు పిఎం కుసుం కార్యక్రమంలో పురోగతి సాధించాలని విద్యుత్ శాఖ మరియు ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే ఫేస్ -2, ఫేస్ -3 పనులలో జాయింట్ ఎల్ పి ఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. నిరక్షరాస్యులుయిన వయోజనులను అక్షరాస్యులుగా చేయడమే ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.. మదనపల్లి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్లో వయోజన విద్య శాఖ వారి చే “ఉల్లాస్ -- అక్షర ఆంధ్ర కార్యక్రమం”కు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఉల్లాస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2029 నాటికి వయోజనులందరినీ అక్షరాస్యులు గా మార్చడమనన్నారు. ఈ పథకం ద్వారా 15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నిరక్షరాస్యులకు ప్రాథమిక విద్య అందించ బడుతుందని తెలిపారు. అక్షరాస్యత తో పాటు వారికి ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత,వాణిజ్య నైపుణ్యాలు,ఆరోగ్య సంరక్షణ,కుటుంబ సంక్షేమం వంటి జీవిత నైపుణ్యాలు నేర్పబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా, మండల,పట్టణ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. స్వచ్ఛంద ఉపాధ్యాయులు (వాలంటీర్లు) ద్వారా తరగతులునిర్వహిస్తున్నారని సర్వేలు నిర్వహించడానికి మరియు అభ్యాసకులు, వాలంటీర్లను నమోదు చేయడానికి ఉల్లాస్ మొబైల్ యాప్ ఉపయోగిస్తున్నారని తెలిపారు.జిల్లా మరియు మండల స్థాయిల్లో శిక్షణా కార్యక్రమాలునిర్వహిస్తున్నారని,‘అక్షర ఆంధ్ర’ వాచకాలు అభ్యాసకులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వయోజనులను అక్షరాస్యులు గా చేసి,వారిని సమాజంలో చైతన్య వంతులు గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వయోజన విద్య డిడి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు:




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్న సమావేశాలు

మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం.

మార్చి 20న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయం..తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 16 నుంచి 30వ వరకు సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సమావేశాల తొలిరోజైన మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తారు. అనంతరం మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుపుతారు. మార్చి 20వ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

# రాష్ట్ర ప్రత్యేక బహుమతి సాధించిన యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**



నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్ అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు జస్టి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేది ఆదివారం కడప నగరం బాలాజీ నగర్ లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ పోటీ పరీక్షలలో రెండో తరగతి విద్యార్థి నేసే రుత్విక్ రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు.రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు పంపిన ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను,మెడల్ ను ఆమె విద్యార్థి నేసే రుత్విక్ కి బహూకరించి,శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అబాకస్ మరియు వేదిక్ ఉపాధ్యాయురాలు లక్ష్మి,లీలావతి,ఇందు,సుజాత మరియు పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థి నేసే రుత్విక్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.



తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను



ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# వండిన తర్వాత మాత్రమే తినాలి..








పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..






పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ఉంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కొని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.



# గడువు పెంచిన 3 స్కీమ్స్ ఇవే..



పలు పథకాలకు డిసెంబర్ 31తో గడువు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, కొన్ని స్కీమ్స్, కొత్త రూల్స్ సంబంధించి డిసెంబర్ గడువు పొడిగించారు. మరి ఆ ముఖ్యమైన అంశాలు ఏంటి అనేది ఇప్పుడే తెలుసుకోండి. లేదంటే నష్టపోవాల్సి వస్తుంది. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే అమృత్ కలశ్ స్కీమ్ ఉంది. ఆర్థిక అంశాలను ప్రభావితం చేసే కొన్ని స్కీమ్స్, కొత్త నిబంధనల అమలుకు సంబంధించి డిసెంబర్ 31, 2023 తో డెడ్‌లైన్ ఉన్న సంగతి తెలిసిందే. అందాలో కొన్నింటి గడువు తీరిపోగా.. మరికొన్నింటి గడువును పొడింగించారు. ఈ గడువు పెంపు అంశం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ స్కీమ్ డెడ్ లైన్ ముగిసింది కదా అని వాటి ప్రయోజనాల్ని అందుకోలేక పోయే ప్రమాదం ఉంది. మరి ఈ డిసెంబర్ 31 తో ముగియాల్సిన గడువును పొడిగించిన 3 ముఖ్యమైన పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఎస్‌బీఐ అమృత్ కలశ్ ఎఫ్‌డీ స్కీమ్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గరిష్ట వడ్డీ ఆఫర్ చేస్తూ తీసుకొచ్చిన స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అమృత్ కలశ్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబర్ 31 తో ఈ గడువు ముగియాల్సి ఉండగా దానిని 2024, మార్చి 31 వరకు పెంచింది ఎస్‌బీఐ. 400 రోజుల టెన్యూర్ కలిగిన ఈ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా జనరల్ కస్టమర్లకు 7. 1 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7. 6 శాతంగా ఉంది.

డీమ్యాట్ ఖాతా నామినేషన్ గడువు.. మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు, డీమ్యాట్ ఖాతా ఉన్న వారు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ గడువు డిసెంబర్ 31 వరకే ఉండేది. దానిని పొడిగిస్తూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ గత బుధవారమే ప్రకటన చేసింది. 2024, జూన్ 30 వరకు ఈ గడువును పొడిగించింది. ఈ గడువు వరకు నామినీ యాడ్ చేయవచ్చు. లేదంటే నామినీ యాడ్ చేయాల్సిన అవసరం లేదనే డిక్లరేషన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది.

ఆధార్ కార్డు ఫ్రీ అప్డేట్.. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఉచితంగా ఆన్ లైన్ ద్వారానే మార్చుకోవచ్చు. ఎలాంటి ఫీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ గడువు డిసెంబర్ లోనే ముగియగా.. దానిని మరోసారి పెడిగించింది యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా. మార్చి 14, 2024 వరకు ఇప్పుడు ఆధార్ కార్డులోని వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

# అదరగొట్టిన రూ.7 షేరు.. 1400 శాతం లాభం..



టెక్స్‌టైల్ రంగానికి చెందిన ఓ పెన్నీ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లకు మూడేళ్లలోనే ఏకంగా 1400 శాతం లాభాలు అందించింది. ఇప్పుడు ఒక షేరు ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. తాజాగా తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 27న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలోబోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఒక ఈక్విటీ షేర్ ను కలిగి ఉన్న వారికి అదనంగా మరొక షేరు బోనస్ గా ఇవ్వనుంది. ఈ బోనస్ షేర్ జారీకి సంబంధించిన రికార్డు తేదీని జనవరి 11, 2024 గా కంపెనీ ప్రకటించింది. మరోవైపు ఈ షేర్ గత మూడేళ్ళలో ఏకంగా 1400 శాతం పెరిగింది. మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందించింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడానికి బోర్డు సిఫార్స్ చేసింది. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరో షేర్ బోనస్ గా లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ రికార్డు తేదీని జనవరి 11, 2024 గా వెల్లడించింది. అలాగే ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించి డిసెంబర్ 29, 2023 న వాటాదారుల ఆమోదం పొందిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీ షేర్ అవుట్ లుక్ చూసుకుంటే.. ఈ రోజు జనవరి 1, 2024 రోజ ట్రేడింగ్ సెషన్ లో ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ షేరు సుమారు 4.29 శాతం లాభపడి రూ. 7.30 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 8.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ట ధర రూ. 5.30 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు సుమారు 15 శాతం లాభపడింది. అలాగే గత నెల రోజుల్లో చూసుకుంటే సుమారు 10 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అదే విధంగా గత మూడు నెలల్లో సుమారు 13 శాతం పెరగగా.. గత ఏడాది

కాలంలో సుమారు 5 శాతం లాభాన్ని ఇచ్చింది. ఇక గత మూడేళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం పెరిగింది. ఐదు సంవత్సరాలలో 1076 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 320 కోట్లుగా ఉంది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.15 లక్షల పైన ఉంటుంది.

# లోన్ కట్టలేనివారికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

బ్యాంకుల్లో లోన్ తీసుకుని వివిధ కారణాలతో సరైన సమయానికి చెల్లించలేక పోతున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ ఉపశమనం కల్పించింది. కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. మరో మూడు నెలల పాటు సమయం ఇచ్చింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం. బ్యాంకుల్లో హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటి వివిధ రకాల లోన్స్ తీసుకున్నవారికి భారీ ఉపశమనం కల్పించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. వివిధ కారణాలతో సరైన సమయానికి లోన్ తిరిగి చెల్లించలేక డీఫాల్ట్‌గా మారిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. జనవరి 1, 2024 నుంచి ఈ కొత్త రూల్స్ అమలులోకి రావాల్సి ఉన్నప్పటికీ దానిని ఏప్రిల్ 1, 2024 వరకు వాయిదా వేసింది. ఈ గడువు కొత్తగా లోన్ తీసుకునే వారికి వర్తిస్తుంది. అదే ఇప్పటికే బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వారికి మాత్రం కొత్త పెనాల్టీ రూల్స్ అనేవి జూన్ 30, 2024 నుంచి అమలులోకి వస్తాయి. అంటే మరో మూడు నెలల సమయం ఉంటుంది. ఈ మేరకు గత శుక్రవారమే నోటిఫికేషన్ జారీ చేసింది ఆర్‌బీఐ. రుణాలు తీసుకున్నవారు సమయానికి చెల్లించలేక డీపాల్ట్ గా మారినప్పుడు బ్యాంకులు పెనాల్టీ వడ్డీ రేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపు వడ్డీ భారం మరో మూడు నెలల పాటు ఉండదు. 'మరో మూడు నెలల పాటు కొత్త నిబంధనల అమలును వాయిదా వేస్తున్నాం. ఏప్రిల్ 1, 2024 నుంచి తీసుకునే కొత్త లోన్స్ కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాలి. ఇప్పటికే తీసుకున్న లోన్ల విషయంలో.. ఈ కొత్త నిబంధనలు అనే వచ్చే సమీక్షా సమావేశం వరకు వాయిదా వేస్తున్నాం. అయితే, అది జూన్ 30 లోపే ఉంటుంది.' అని ఆర్‌బీఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది ఆగస్టు 18, 2023 న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలను పెనాల్టీ ఛార్జీలు అంటారు. అయితే, అది వడ్డీ రూపంలో ఉండకూడదు, పెనాల్టీగానే ఉండాలి. పెనాల్టీ ఛార్జీలపైన మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే పెనాల్టీ ఛార్జీలు అనేవి ఒక నిర్దిష్ట లోన్ కేటగిరీలోని వివక్ష చూపకుండా జరిమానా ఛార్జీల పరిమాణం సహేతుకమైనదిగా ఉండాలి. మరోవైపు.. వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.






# అమెరికా, దక్షిణ కొరియాలకు కిమ్ వార్నింగ్

దాదాపు రెండేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. ఇంకో వైపు, గతేడాది అక్టోబరు నుంచి హమాస్ మిలిటెంట్లు-ఇజ్రాయెల్ సేనల మధ్య కూడా భీకర పోరాటం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూడా యుద్ధంపై ప్రకటన చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో మూడో ప్రపంచ యుద్ధం అనివార్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచం తీవ్ర సంక్షోభంతో కొట్టిమిట్టాడుతుండగా.. యుద్ధాల వల్ల మరింత దిగజారిపోతోంది. దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. ఇకపై పొరుగు దేశంతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండబోవని ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దారుణంగా పతనమయ్యాయని, శత్రుదేశాల మాదిరిగా మారాయని కిమ్ వ్యాఖ్యానించినట్టు ఉత్తర కొరియా అధికారిక మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. ముఖ్యంగా అమెరికా రూపంలో వచ్చే ముప్పును పసిగట్టి ఉండాలని సైన్యాలకు ఆయన సూచించారు. ఒకవేళ యుద్ధానికి దిగితే వాటిని నాశనం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సైనిక కమాండర్లతో నిర్వహించిన సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడుతూ.. 'వాస్తవాన్ని గుర్తించి దక్షిణ కొరియాతో మన సంబంధాలపై స్పష్టతనివ్వాల్సిన సమయం వచ్చింది. ఒక వేళ అమెరికా, ద.కొరియాలు యుద్ధానికి ప్రయత్నిస్తే.. మన దగ్గర ఉన్న అణ్వాయుధాలను కూడా వినియోగానికి వెనుకాడబోం. మనల్ని ప్రధాన శత్రువుగా ప్రకటించి.. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవకాశం కోసం చూస్తున్న వారితో ఎటువంటి సంబంధాలు కొనసాగించం' అని స్పష్టం చేశారు. 2024 విధాన ఎజెండాను నిర్ణయించడానికి నిర్వహించిన ఈ సమావేశంలో ఉత్తర కొరియా అధినేత.. అమెరికా వివిధ మార్గాల్లో ముప్పును కలిగిస్తోందరని ఆరోపించారు. సాయుధ పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. అనుకోని సంఘటన సంభవించినప్పుడు అణు బలగాలతో సహా. అన్ని భౌతిక మార్గాలను సమీకరించే దక్షిణ కొరియా మొత్తం భూభాగాన్ని అణచివేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సోమవారం మాట్లాడుతూ.. ప్యాంగ్‌యాంగ్ కవ్వింపులను కట్టడి చేయడానికి 2024 మొదటి అర్ధభాగంలో అమెరికాతో కలిసి ఉమ్మడి నిరోధక వ్యవస్థను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇది ఏదైనా ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పును ప్రాథమికంగా అడ్డుకుంటుందని యూన్ తన నూతన సంవత్సర దినోత్సవ ప్రసంగంలో అన్నారు. కాగా, 1953లో సైనిక ఘర్షణ తర్వాత కొరియా ద్వీపకల్పం ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. కానీ, అప్పట్లో యుద్ధ విరమణ ప్రకటన చేయలేదు. దీంతో సాంకేతికంగా రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఎప్పటికైనా విలీనం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. అది నెరవేరడం అసాధ్యంగా మారింది. కిమ్ అధికారం చేపట్టాక.. ఇవి పతాక స్థాయికి చేరాయి. కిమ్ తాజా ప్రకటనతో పునరేకీకరణ అసాధ్యమని తేలిపోయింది. భవిష్యత్తులో దక్షిణ కొరియా శాంతి ప్రతిపాదనలు చేసినా.. ప్యాంగ్‌యాంగ్ వాటిని తిరస్కరించడం ఖాయం. ఇది ఆసియాలో ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది. గత వారం కిమ్ జోంగ్ ఉన్ దేశంలోని ఆయుధ తయారీదారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికాతో ఎలాంటి ఘర్షణ తలెత్తినా.. తట్టుకొనేలా ఆయుధ తయారీని వేగవంతం చేయాలని సూచించినట్టు కేసీఎన్ఏ వెల్లడించింది. అమెరికా కారణంగా కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయని ఆరోపించింది. 2023లో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. దేశ హోదాను రాజ్యాంగంలో అణుశక్తిగా పొందుపరిచింది. అత్యంత అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. అంతకు ముందు 2022లో తనను తాను తిరుగులేని అణుశక్తిగా ప్రకటించుకుంది. తన అణ్వాయుధ కార్యక్రమాన్ని ఎప్పటికీ వదులుకోదని పదేపదే నొక్కిచెప్పిన కిమ్.. పాలనలో తన మనుగడకు అవసరమైనదిగా స్పష్టం చేశారు.



# సునామీ హెచ్చరికలు జారీ

మహా సముద్రంలోని భూకంపాల జోన్‌లో ఉన్న ఇండోనేషియాలో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. ఇది రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతగా నమోదయ్యింది. అయితే, దీనికంటే అతి శక్తివంతమైన భూకంపం జపాన్‌లో చోటుచేసుకుంది. 24 గంటల వ్యవధిలో సంభవించిన ఈ భూకంపం వల్ల జపాన్‌కు సునామీ ముప్పు ఉన్నట్టు నిపుణులు హెచ్చరికలు చేశారు. ముఖ్యమంగా పశ్చిమ తీరంలోని నగరాలకు ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జపాన్‌లో కొత్త ఏడాది మొదటి రోజున భారీ భూకంపం సంభవించింది. ఉత్తర మధ్య జపాన్‌లో రిక్టర్ స్కేల్2పై సోమవారం 7.6 తీవ్రతతో భూకంపం చోటుచేసుకున్నట్టు ఆ దేశ అధికారిక మీడియా ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. భూకంపంతో పశ్చిమ తీరానికి జపాన్ వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీచేసింది. జపాన్ వాతావరణ సంస్థ పశ్చిమ తీర ప్రాంతాలైన ఇషికావా, నీగాటా, టొయామా ప్రిఫెక్చర్లకు సునామీ ముప్పు ఉందని హెచ్చరించింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని నోటోలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తుకు చేరుకుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని వాజిమా నగరం తీరంపై సునామీ ప్రభావం ఇప్పటికే మొదలైందని, అలలు ఒక మీటరుకు పైగా ఎగిసిపడుతున్నాయని ఎన్‌హెచ్‌కే నివేదించింది. భూకంపం తర్వాత హొకురికు అణు విద్యుత్ కేంద్రంలో భద్రత, సమగ్రతను నిర్ధారించడానికి అధికారులు తనిఖీలను నిర్వహిస్తోంది. కాగా, 2011 మార్చిలో సంభవించిన భూకంపం కారణంగా ఫుకిషిమా దైచీలోని అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించింది. రియాక్టర్లు వేడెక్కి అణుధార్మికత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్లాంట్‌ను అతికష్టంతో మూసివేయాల్సి వచ్చింది. కాగా, తాజా భూకంప వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇంకా ఎటువంటి నివేదికలు అందలేదు. భూకంప కేంద్రం సహా మిగతా వివరాలపై అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు, ఇండోనేషియాలో భూకంపం సంభవించిన 24 గంటల్లోనే ఈ భూకంపం చోటుచేసుకుంది. ఆదివారం ఇండోనేషియా పపువా ప్రావిన్సుల రాజధాని జయపురాలోని ఉప జిల్లా అబేపురాకు ఈశాన్యంగా 162 కిలోమీటర్ల దూరంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రరో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి సునామీ ప్రమాదం లేదని ఇండోనేషియాలోని వాతావరణ కేంద్రం జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపింది. కానీ, భూకంపం భూమిలో కేంద్రీకృతమై ఉన్నందున మరోసారి భూకంపం సంభవించే అవకాశం ఉందని జియోఫిజికల్ ఏజెన్సీ హెచ్చరికలు చేసింది. హెచ్చరించినట్టుగానే మర్నాడు జపాన్‌లో భూకంపం సంభవించింది. ఈ భూకంప సంఘటన మార్చి 11, 2011న ఈశాన్య జపాన్‌ను తాకిన వినాశకరమైన భూకంపం.. సునామీని గుర్తుచేస్తుంది. ఫుకుషిమాలో విస్తృతమైన విధ్వంసం, అణు విధ్వంసానికి దారితీసింది. ఆ విపత్తు చేదు జ్ఞాపకం ఇప్పటికీ చాలా మంది కళ్లముందు మెదలాడుతోంది. తక్షణ ప్రతిస్పందన ఆవశ్యకతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తుంది. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే.. నివాసితులు అధికారిక మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు జారీ చేసిన ఏవైనా భద్రతా సూచనలకు కట్టుబడి ఉండాలని సూచించారు

# హౌతీ రెబల్స్‌కు ఎదురుదెబ్బ..



గాజాపై ఇజ్రాయేల్ సైన్యం దాడులను కొనసాగిస్తుండటంతో హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. ఇరాన్ సరిహద్దులు, ఎర్ర సముద్రంలో రెచ్చిపోతున్నారు. ఇజ్రాయేల్‌కు చెందిన నౌకలు, ఆ దేశానికి మద్దతుగా నిలిచిన వారి ఓడలను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా, రెండు రోజుల కిందట డెన్మార్ నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నౌకకు ఎటువంటి నష్టం జరగలేదు. కానీ, మళ్లీ ఆదివారం తెల్లవారుజామున నౌక హైజాక్‌కు ప్రయత్నించి విఫలమైనట్టు అధికారులు తెలిపారు.

గత కొద్ది రోజులుగా ఎర్రసముద్రంలో రవాణా నౌకలపై దాడులకు పాల్పడుతోన్న హౌతీ రెబల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా నౌకాదళం జరిపిన హెలికాప్టర్ల దాడిలో 10 మంది హౌతీలు హతమయ్యారు. డెన్మార్క్ షిప్పింగ్ కార్పొరేషన్ మెర్స్ హంగ్‌జౌ వాణిజ్య నౌకను ఆదివారం హౌతీ రెబల్స్ హైజాక్ చేయడానికి ప్రయత్నించి, లో నాలుగు బోట్లలో దానికి సమీపంగా చేరుకున్నారు. ఈ క్రమంలో నౌక సిబ్బంది పంపిన సందేశాలతో అప్రమత్తమైన అమెరికా నేవీ.. హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. బోట్లపై కాల్పులు జరిపి మూడింటిని ముంచేశారు. నాలుగోది అక్కడ నుంచి తప్పించుకొని వెళ్లిపోయింది.

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో 10 మంది హౌతీలు హతమయ్యారు. కాగా, ఈ సంఘటన తర్వాత ఓ ప్రకటన విడుదల చేసిన మెర్స్ సంస్థ.. ఎర్ర సముద్రంలో 48 గంటల పాటు తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, శనివారం కూడా మెర్స్ రవాణా నౌకపై హౌతీలు క్షిపణులను ప్రయో గించారని.. వాటిని తాము తిప్పికొట్టామని, మళ్లీ ఆదివారం చిన్న బోట్లతో దాడికి ప్రయత్నించారని అమెరికా వెల్లడించింది. కాగా, ఈ ఘటనపై హౌతీ రెబల్స్ గ్రూప్ తీవ్రంగా స్పందించింది. ఎర్రసముద్రంలో అమెరికా సహా ఏ దేశం జోక్యం చేసుకున్నా పరిణామాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించింది. నౌక సిబ్బంది హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో తమ బృందం దాడికి పాల్పడిందని హౌతీల ప్రతినిధి తెలిపారు. తమ పడవలపై అమెరికా దళాలు ఎర్ర సముద్రంలో దాడి చేయడంతో 10 మంది చనిపోయారని ఆయన చెప్పారు. మరోవైపు, గాజాపై ఇజ్రాయేల్ దాడుల పరంపర కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో 100 మంది మృతి చెందారని, 286 మంది గాయాలయ్యాయని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గాజాపై తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. గతేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన మారణహోమానికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ దాదాపు 3 నెలల నుంచి భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో సుమారు 22 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. గత నవంబరు నుంచి ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డుతున్నారు. దీంతో ప్రధాన షిప్పింగ్ కంపెనీలను సూయజ్ కెనాల్ ద్వారా కాకుండా ఆఫ్రికా కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ సుదీర్ఘమైన, ఖరీదైన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఎర్ర సముద్రం సూయజ్ కెనాల్‌ను ఉపయోగించే నౌకలకు ప్రవేశ స్థానం. ఇది ప్రపంచ వాణిజ్యంలో 12%ని నిర్వహిస్తుంది. ఆసియా, ఐరోపా మధ్య వస్తువుల తరలింపుకు ముఖ్యమైనది.

# రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి,


అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు



చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

# కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డినరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!






# అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో బన్నీ – చెర్రీ కలిసి దిగిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'మెగా – అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఇండస్ట్రీలోని అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి అటెండ్ అయ్యారని తెలుస్తోంది. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్, రామ్ చరణ్ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడమే కాకుండా, కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో అల్లు అర్జున్ – స్నేహా రెడ్డి, రామ్ చరణ్ – ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు – మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ – చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'దమెగా' ఢ 'అల్లు' కుటుంబాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కొంతకాలంగా ఈ రెండు కుటుంబాల మధ్య దూరం పెరిగిందని,

ముఖ్యంగా రామ్ చరణ్ – అల్లు అర్జున్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. అయితే సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు వర్గాలు ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ వస్తున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ – ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ – ఉపాసనలు సందడి చేశారు.

# ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...




సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కయాదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయలు బడ్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ.



# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.